నమస్తే తెలంగాణ
నిపుణ II
Guide to Excellence
www.ntnews.com,
www.facebook.com/ntnipuna
పోటీపరీక్షల ప్రత్యేకం
మంగళవారం 17 అక్టోబర్ 2023

ఆల్ ఇండియా రేడియో నూతన డీజీగా ఎవరు బాధ్యతలు స్వీకరించారు?
వసుధ గుప్త

భారతదేశంలో ఫుడ్ అండ్ న్యూట్రిషన్ బోర్డును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1982

ప్రపంచంలోనే మొట్టమొదటి పోర్టబుల్ డిజాస్టర్ హాస్పిటల్‌ను నిర్మించిన దేశం ఏది?
ఇండియా


# ప్రపంచ సామాజిక నివేదిక -2023ను ఎవరు ప్రచురించారు?

**6 అక్టోబర్ తరువాయి**

**81. కింది అంశాలను పరిశీలించండి?**
1. భారత పునరావాస మండలి ఒక చట్టబద్ధమైన సంస్థ.
2. వైకల్యం ఉన్న వ్యక్తులకు సేవలు అందించని వ్యక్తులపై ఇది శిక్షార్హమైన చర్యను తీసుకుంటుంది.
**పైన పేర్కొన్న అంశాల్లో సరైనవి ఏవి?**
a. 1 b. 2
c. 1, 2 d. ఏదీ కాదు
**జవాబు :** c
**వివరణ :** భారత పునరావాస మండలి మొదట్లో 1986లో రిజిస్టర్డ్ సొసైటీగా ఏర్పాటైంది. 1992లో భారత పునరావాస మండలి చట్టాన్ని పార్లమెంట్ రూపొందించింది. 1993లో ఇది చట్టబద్ధమైన సంస్థగా మారింది. దీని లక్ష్యాలు :
1. పునరావాసం, ప్రత్యేక విద్యా రంగంలో వివిధ స్థాయిలలో శిక్షణ కార్యక్రమాలు/కోర్సులను అభివృద్ధి చేయడం,ప్రమాణీకరించడం, నియంత్రించడం.
2. అర్హులైన నిపుణులు/సిబ్బంది కోసం కేంద్ర పునరావాస రిజిస్టర్‌ను నిర్వహించడం, ప్రత్యేక విద్యలో పరిశోధనను ప్రోత్సహించడం.
3. వైకల్యం ఉన్న వ్యక్తులకు సేవలందించని వ్యక్తులపై ఇది శిక్షార్హమైన చర్యను కూడా తీసుకుంటుంది.

**82. కింది వ్యాఖ్యలను పరిశీలించండి?**
1. సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ELDERLINEను ప్రారంభించింది.
2. ప్రపంచ వృద్ధులపై నిర్లక్ష్య నివారణ అవగాహన దినాన్ని (WEAAD) ప్రతి సంవత్సరం జూన్ 15న జరుపుకొంటారు.
**పై వాటిలో ఏది సరైనది కాదు.**
a. 1 b. 2
c. 1, d. ఏదీ కాదు
**జవాబు :** d
**వివరణ:** ELDERLINEను సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ప్రారంభించింది. వృద్ధుల కోసం టోల్ – ఫ్రీ హెల్ప్ లైన్ నంబర్ (టోల్ – ఫ్రీ నంబర్ 14567) దీని ముఖ్య ఉద్దేశం. నిబద్ధత కలిగిన కాల్ సెంటర్ల ద్వారా భావోద్వేగ సంరక్షణ, ఆరోగ్యం, చట్టపరమైన సహాయం ద్వారా వృద్ధులకు సహాయం చేయడం దీని లక్ష్యం. ప్రపంచ వృద్ధులపై నిర్లక్ష్య నివారణ అవగాహన దినాన్ని (WEAAD) ప్రతి సంవత్సరం జూన్ 15న జరుపుకొంటారు.

**83. కింది వ్యాఖ్యలను పరిశీలించండి?**
1. జాతీయ బాలికా దినోత్సవాన్ని మహిళా, శిశు అభివృద్ధి మంత్రత్వ శాఖ ఏటా నిర్వహిస్తుంది.
2. ప్రజల్లో అవగాహన పెంచడం, బాలికలకు కొత్త అవకాశాలను అందించడం దీని లక్ష్యం.
**పై వ్యాఖ్యల్లో ఏవి సరైనవి కావు?**
a. 1 b. 2
c. 1, d. ఏదీ కాదు
**జవాబు :** d
**వివరణ :** జాతీయ బాలికా శిశు దినోత్సవాన్ని ఏటా జనవరి 24న మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ నిర్వహిస్తుంది. ఈ దినోత్సవాన్ని మొదట 2008లో ఆ మంత్రిత్వశాఖ జరిపింది.
**లక్ష్యాలు :** 1. ప్రజల్లో ఆవగాహన పెంచడం, బాలికలకు కొత్త అవకాశాలు అందించడం.
2. పతి బాలిక మానవ హక్కులను పొందేలా చూడటం
3. లింగ అసమానతపై అవగాహన పెంచడానికి.
4. బాలికల సమస్యల పరిష్కారం.




**84. ఆపరేషన్ MERI SAHELI దేనికి సంబంధించినది?**
a. రైళ్లల్లో ప్రయాణించే మహిళా ప్రయాణికులకు భద్రత. రక్షణ కల్పించడం
b. సమాజంలోని ట్రాన్స్‌జెండర్లకు భద్రత, రక్షణ కల్పించడం.
c. దివ్యాంగులకు రక్షణ భద్రత కల్పించడం.
d. మందబుద్ధి గల చిన్నారులకు భద్రత, రక్షణ కల్పించడం. **జవాబు :** a
**వివరణ :** రైళ్లలో మహిళా ప్రయాణికులకు మొదటి స్టేషన్ నుంచి చివరి స్టేషన్ వరకు మొత్తం ప్రయాణానికి భద్రత, రక్షణ కల్పించే లక్ష్యంతో భారతీయ రైల్వే అన్ని జోన్‌లలో ''మేరీ సహేలి'' కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇది మహిళల భద్రతపై దృష్టి కేంద్రీకరించి చేపట్టిన చర్య.

**85. కిందివాటిని పరిశీలించండి?**
1. ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన
2.ప్రధానమంత్రి కౌశల్ వికాస్ కేంద్ర
3. సంకల్ప్ (SANKALP)
4. స్ట్రైవ్ (STRIVE)
**పైన పేర్కొన్న వాటిలో ఏవి నైపుణ్యాభివృద్ధికి సంబంధినవి?**
a. 1, 2, 3 b. 2, 3, 4
c. 1, 2 d. 1, 2, 3, 4
**జవాబు :** d
**వివరణ :** ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపక మంత్రిత్వాశాఖ ప్రధాన కార్యక్రమం. దీన్ని జాతీయ నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్ అమలు చేస్తుంది. పెద్ద సంఖ్యలో భారతీయ యువత పరిశ్రమకు సంబంధించిన నైపుణ్య ధ్రువీకరణ పథకం లక్ష్యం. అది వారికి మెరుగైన జీవనోపాధిని పొందడంలో సహాయపడుతుంది.
జీవనోపాధికి ప్రోత్సాహం కోసం నైపుణ్య సముపార్జన, జ్ఞాన అవగాహన (SANKALP) నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వాశాఖ కార్యక్రమం. ఇది రుణ సహాయం అందించే కార్యక్రమం.
పారిశ్రామిక విలువల పెంపుదల కోసం నైపుణ్యాలను బలోపేతం చేయడం (STRIVE) ప్రాజెక్టు ఐటీఐలు, అప్రెంటిస్‌షిప్‌ల ద్వారా అందించే నైపుణ్యాల శిక్షణలో ఔచిత్యాన్ని, సామర్థ్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో ప్రపంచ బ్యాంక్ సహాయంతో చేపట్టిన భారత ప్రభుత్వ ప్రాజెక్టు.

**86. శరణార్థులకు సంబంధించి ఈ కింది వ్యాఖ్యలను పరిశీలించండి?**
1. శరణార్థుల ఒడంబడిక, 1951లో భారత దేశం భాగస్వామి కాదు.
2. భారతదేశంలో శరణార్థులను నియంత్రించడానికి ప్రత్యేక చట్టం లేదు.
**పైన పేర్కొన్న వ్యాఖ్యల్లో సరైనవి ఏవి?**
a. 1 b. 2
c. 1, 2 d. ఏదీకాదు
**జవాబు :** c
**వివరణ :** భారతదేశం 1951 శరణార్థుల ఒడంబడికలోనూ, 1967 ప్రొటోకాల్ లోనూ భాగస్వామి కాదు. దేశంలో శరణార్థుల రక్షణకు జాతీయ విధానం లేదు.

**87. కింది వాటిలో ఏది/ఏవి ఆదేశిక సూత్రాల్లో ఉన్నది/ ఉన్నాయి?**
1. ప్రజల సంక్షేమం కోసం ఒక సామాజిక క్రమానికి ప్రభుత్వం భద్రత కల్పించడం
2. సమాన న్యాయం, ఉచిత న్యాయ సహాయం అందించడానికి ప్రభుత్వం ప్రయత్నించాలి.
3. వ్యవసాయ, పశుపోషణను ఆధునిక, శాస్త్రీయ మార్గాల్లో నిర్వహించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుంది.
**సరైన జవాబును గుర్తించండి.**
a. 1, 2 b. 2 c. 3
d. 2, 3 **జవాబు :** a
**వివరణ :** సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం ద్వారా సామాజిక క్రమాన్ని సురక్షితం చేయడం; ఆదాయ, హోదా, సదుపాయాలు, అవకాశాల్లో అసమానతలను తగ్గించడం ద్వారా ప్రజా సంక్షేమాన్ని ప్రోత్సహించడం (Article 38). సమాన న్యాయాన్ని ప్రోత్సహించడం, పేదలకు ఉచిత న్యాయ సహాయం అందించడం (Article 38 A).

**88. 'సామాజిక గతిశీలత సూచీ (గ్లోబల్ మొబిలిటీ ఇండెక్స్)'ని ఎవరు విడుదల చేస్తారు?**
a. యునెస్కో
b. ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం (యూఎన్డీపీ)
c. ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్)
d. యునిసెఫ్ **జవాబు :** c
**వివరణ :** సామాజిక గుణశీలత సూచీని ప్రపంచ ఆర్థిక వేదిక విడుదల చేస్తుంది.

**89. జాతీయ సఫాయి కర్మచారీ ఆర్థిక, అభివృద్ధి సంస్థ (ఎస్ఎస్‌కెఎఫ్డీసీ)కి సంబంధించి కింది వ్యాఖ్యలను పరిశీలించండి?**
1. ఇది దేశవ్యాప్తంగా ఉన్న సఫాయి కర్మచారిలు, పారిశుద్ధ్య కార్మికులు, వారిపై ఆధారపడిన వారందరి సామాజిక– ఆర్థిక అభ్యున్నతి కోసం ఒక అత్యున్నత సంస్థ.
2. పారిశుద్ధ్య కార్మికుల పునరావాసం కోసం కేంద్ర ప్రభుత్వ స్వయం ఉపాధి కల్పన పథకం అమలుకు ఇది నోడల్ ఏజెన్సీ.
**పైన పేర్కొన్న అంశాల్లో ఏవి సరైనవి?**
a. 1 b. 2
c. 1, 2 d. ఏదీ కాదు.
**జవాబు :** c
**వివరణ :** వివిధ రుణ, రుణేతర అధారిత పథకాల ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న సఫాయి, కర్మచారిలు, పారిశుద్ధ్య కార్మికులు వారిపై ఆధారపడిన వారందరి సామాజిక – ఆర్థిక అభ్యున్నతి కోసం అత్యున్నత సంస్థ జాతీయ సఫాయి కర్మచారీ ఆర్థిక, అభివృద్ధి సంస్థ (NSKFDC), పూర్తిగా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ కింద నడిచే సంస్థ ఇది. పారిశుద్ధ్య కార్మికుల పునరావాసం కోసం సామాజిక న్యాయం & సాధికారత మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వ రంగ స్వయం ఉపాధి పథకం (SRMS) అమలుకు నోడల్ ఏజెన్సీగా NSKFDC నియమించబడింది.

**90. ఆర్థిక సర్వే 2022 – 23 ప్రకారం, కిందివాటిలో తప్పుగా జతపరిచిన స్వయం సహాయక బృందాలను గుర్తించండి?**
a. కేరళ కుటుంబశ్రీ
b. మహారాష్ట్రలో మహిళా ఆర్థిక వికాస్
c. లఢక్‌లో లూమ్స్
d. ఉత్తర ప్రదేశ్‌లో జీవిక **జవాబు :** d
**వివరణ :** కేరళలోని కుటుంబశ్రీ, బీహార్‌లోని జీవిక, మహారాష్ట్రలోని మహిళా ఆర్థిక వికాస్ మహిళా మండల్, ఇటీవల లడక్‌లోని లూమ్స్

**91. కింది అంశాలను పరిశీలించండి?**
1. ఆర్టికల్ 21–A 2. ఆర్టికల్ 39
3. ఆర్టికల్ 21
a. 1 b. 2, 3
c. 3 d. 1, 2, 3
**జవాబు :** d
**వివరణ :** రాజ్యాంగ (86వ సవరణ)చట్టం, 2002భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 21–Aని చేర్చి ఆరు నుంచి పద్నాలుగు సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ ఉచిత, నిర్బంధ విద్యను అందించింది.
ఆర్టికల్ 21 (f)– పిల్లలు ఆరోగ్యంగా; స్వేచ్ఛగా గౌరవప్రదమైన పరిస్థితుల్లో అభివృద్ధి చెందడానికి అవకాశాలు, సదుపాయాలు కల్పించాలని; బాల్యం దోపిడీకి నైతిక లేదా భౌతిక ఒంటరితనానికి గురికాకుండా రక్షించాలని తెలిపింది.
ఆర్టికల్ 45 ప్రకారం, పిల్లలకు ఆరేళ్ల వయస్సు పూర్తయ్యే వరకు బాల్య సంరక్షణ విద్యను అందించడానికి ప్రభుత్వం కృషి చేయాలి.

**92. కింది అంశాలను పరిశీలించండి?**
1. సమర్థ్ పోర్టల్‌కు విద్యామంత్రిత్వశాఖ నేతృత్వం వహిస్తుంది. 2019లో సమాచార ప్రసార సాంకేతికత ద్వారా జాతీయ విద్యా కార్యక్రమం NMEICT -II (ప్రస్తుతం NMEICT - III) కింద ప్రాజెక్ట్ సమర్థ్ ప్రారంభించారు.
2. ఇది సాంకేతికను అనుసంధానించడంతో పాటు సాంకేతిక యంత్రాంగాన్ని అమలు చేయడానికి ఉన్నత విద్యా సంస్థలను అనుమతిస్తుంది.
**పై వ్యాఖ్యల్లో ఏవి సరైనవి కావు?**
a. 1 b. 2
c. 1, 2 d. ఏదీ కాదు
**జవాబు :** d
**వివరణ :** సమర్థ్ పోర్టల్‌కు విద్యా మంత్రిత్వశాఖ నేతృత్వం వహిస్తుంది. 2019లో సమాచార ప్రసార సాంకేతికత ద్వారా జాతీయ విద్యా కార్యక్రమం NMEICT –II (ప్రస్తుతం NMEICT – III) కింద ప్రాజెక్ట్ సమర్థ్ ప్రారంభించారు.
ఇది సాంకేతికతను అనుసంధానించడంతో పాటు సాంకేతిక యంత్రాంగాన్ని అమలు చేయడానికి ఉన్నత విద్యా సంస్థలను అనుమతిస్తుంది.

**93. ప్రపంచ సామాజిక నివేదిక –2023ను ఎవరు ప్రచురించారు?**
a. ఐక్యరాజ్యసమితి ఆర్థిక, సామాజిక వ్యవహారాల విభాగం
b. ఐక్యరాజ్యసమితి వినియోగదారీ వ్యవహారాల విభాగం
c. ఐక్యరాజ్యసమితి వాణిజ్య విభాగం
d. పరిశ్రమలు, అంతర్గత వాణిజ్యాన్ని ప్రోత్సహించే ఐక్యరాజ్యసమితి విభాగం
**జవాబు :** a
**వివరణ :** ప్రపంచ సామాజిక నివేదిక 2023 ఐక్యరాజ్యసమితి సచివాలయ ఆర్థిక, సామాజిక వ్యవహారాల విభాగపు ప్రధాన ప్రచురణ.

**94. కింది అంశాలను పరిశీలించండి?**
1. పూర్వ బాల్య సంరక్షణ, విద్య కోసం జాతీయ పాఠ్య ప్రణాళికా విధానం (NCFECCE)
2. పాఠశాల విద్య కోసం జాతీయ పాఠ్య ప్రణాళికా విధానం (NCFSE)
3. ఉపాధ్యాయ విద్య కోసం జాతీయ పాఠ్య ప్రణాళికా విధానం (NCFTE)
4. వయోజన విద్య కోసం జాతీయ పాఠ్య ప్రణాళికా విధానం (NCFAC)
**పైన పేర్కొన్న వాటిలో ఏవి జాతీయ పాఠ్యప్రణాళికా విధానంలో ప్రారంభదశలో భాగం?**
a. 1, 2, 3 b. 1, 2, 3, 4
c. 2, 3, 4 d. 1, 3, 4
**జవాబు :** b
**వివరణ :** జాతీయ విద్యా విధానం, 2020 ప్రకారం పైన పేర్కొన్న నాలుగు జాతీయ పాఠ్యప్రణాళికా విధానాలను అభివృద్ధి చేయాలి.

**95. కిందివాటిలో ఏది ఇటీవల చెల్లింపులో లింగ పరమైన సమానత్వాన్ని ప్రారంభించింది?**
a. ఐసీసీ b. పీసీబీ
c. బీసీసీఐ d. క్రికెట్ ఆస్ట్రేలియా
**జవాబు :** c
**వివరణ :** ఇటీవల భారత క్రికెట్ నియంత్రణ మండలి దేశంలోని తన ఒప్పంద మహిళా క్రికెటర్ల కోసం 'సమాన చెల్లింపు విధానం' ప్రకటించింది.

**96. ఆకలి ప్రభావిత ప్రాంతాల (హంగర్ హాట్ స్పాట్స్) నివేదికను ఎవరు విడుదల చేస్తారు?**
a. యూఎన్ ఎఫ్ఏవో, డబ్ల్యూపీ
b. కన్సర్న్ వరల్డ్ వైడ్
c. వైల్డ్ హంగర్ లైఫ్
d. ప్రపంచ ఆరోగ్య సంస్థ **జవాబు :** a
**వివరణ :** ఐక్యరాజ్య సమితి ఆహార, వ్యవసాయ సంస్థ, ప్రపంచ ఆహార కార్యక్రమం రెండూ కలిసి ఆకలి ప్రభావిత ప్రాంతాల (హంగర్ హాట్ స్పాట్స్) నివేదికను రూపొందిస్తాయి.

**97. భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 375 దేనిని చర్చిస్తుంది?**
a. గృహ హింస
b. వైవాహిక అత్యాచారం
c. మైనర్లపై అత్యాచారం
d. వ్యభిచారం **జవాబు :** b
**వివరణ :** ఐపీసీలోని సెక్షన్ 375 అత్యాచారాన్ని నిర్వచించడంతో పాటు వివిధ రకాల సమ్మతి భావనల గురించి తెలుపుతుంది. వాటిని ఉల్లఘించిన వ్యక్తి చేసిన నేరం అత్యాచారంగా పరిగణించబడుతుంది.

**ఎం. క్రాంతి కుమార్ రెడ్డి**
ఫ్యాకల్టీ
విష్ణు ఐఏఎస్ అకాడమీ
హైదరాబాద్

